విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 30, అక్టోబర్ 2022

అర్హులైన వారికి 90 రోజుల్లో పట్టాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: అర్హులైన ప్రతి పేద వారికి 90 రోజుల్లో ఇంటి స్థలాలు ఇవ్వాలని శనివారం నాడు మున్సిపాలిటీ కార్యాలయం ముందు పేదలు నిరసన వ్యక్తం చేశారు. 21 వ వార్డు కౌన్సిలర్ బోయ లక్ష్మమ్మ అధ్వర్యంలో పెద్ద సంఖ్యలో మహిళలు తమకు వెంటనే ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒక వైపు మున్సిపల్ సాధారణ సమావేశం జరుగుచుండగా మరోవైపు మహిళలు ముఖ్యమంత్రి జగనన్న ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి పేద వారికి 90రోజుల్లో ఇంటి స్థలాలు ఇవ్వాలి అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఏడాది క్రితం ధరకాస్తు చేసుకున్నా అధికారులు పట్టించుకోవడం లేదనిఅన్నారు. నవరత్నాలో బాగంగా ముఖ్యమంత్రి జగనన్న తెలిపిన విధంగా అర్బన్ కాలనీలో ఇల్లు లేని ప్రతి పేద వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌన్సిలర్ బోయ లక్ష్మమ్మ మాట్లాడుతూ ఏడాది క్రితం అప్పటి కమిషనర్ కు ధరకాస్తు చేసుకున్నా పలితం శూన్యం అని విమర్శించారు. ముఖ్యమంత్రి జగనన్న ఆదేశాల ప్రకారం అర్హులైన ప్రతి పేద వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని ఛైర్మన్,కమిషనర్ లకుధరకాస్తులు సమర్పించారు. పెద్ద ఎత్తునఅర్బన్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

విద్యార్థినికి సహాయం చేసిన తోటి విద్యార్థులు

విశాలాంధ్ర-గడివేముల : మండల పరిధిలోని గడిగారేవుల గ్రామ ప్రభుత్వ పాఠశాల యందు పదవ తరగతి చదువుతున్న చిందుకూరు గ్రామానికి చెందిన విద్యార్థిని పూజిత తల్లిదండ్రులు ఇరువురు సంవత్సర వ్యవది కాలంలో ఇద్దరు మృతి చెందడం జరిగింది. పూజిత తల్లిదండ్రులబుజ్జి కోల్పోయిన బాధ, ఆర్థిక ఇబ్బందులు చుట్టూముట్టటంతో అన్యమాస్కంగా పాఠశాలను హాజరు అవుతున్న విద్యార్థిని చూసి తోటి విద్యార్థులు చలించారు. పూజిత పరిస్థితి చూసిన తోటి విద్యార్థులు చలించి తలా కొంత నగదు వేసి జమైన నగదును వారి ఉపాధ్యాయులకు అందించగా ఇది తెలుసుకున్న ప్రధానోపాధ్యాయులు విమల వసుంధర దేవి విద్యార్థుల మహోన్నతమైన మనసుకు స్పందించి విద్యార్థులను అభినందించడంతో పాటు పూజిత పరిస్థితి ఆరా తీసి పూజితకు ఒక చెల్లి, ఒక తమ్ముడు ముగ్గురీ అలానేపాలన వారి నాయనమ్మ చూసుకుంటుందని తెలుసుకొని విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు కలిసి మొత్తం 28వేల రూపాయలు పోగుచేసి పూజిత నాయనమ్మకు మూడు నెలలకు సరిపడే మూడు ప్యాకెట్ల బియ్యం, కంది బ్యాళ్లు, నూనె,చెక్కర తదితర నిత్యావసర సరుకులు వారికి అందజేశారు. అలాగే ఆ పిల్లలకు భవిష్యత్తు లో చదువు పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటామనే బరోసా ఇచ్చారు. పాఠశాల ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, లలిత,కోమలమ్మా పుష్పకుమారీ, మారెన్న, శ్రీనివాసులు, బాలస్వామి, అదిశేషమ్మ, కవిత, చైర్మన్ గోవిందరాజులు, సిబ్బంది మహబూబ్, హరిత విద్యార్థినిలు పాల్గొన్నారు.

క్షురకులకు వేతనాలు పెంచాలి

విశాలాంధ్ర-డోన్ : క్షౌర వృత్తిదారులకు వేతనాలు పెంచాలని జిల్లా చేతి వృత్తి దారుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రామ్మోహన్ అన్నారు. శనివారం డోన్ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షౌర వృత్తిదారులకు వేతనాలు 26 వేలు చెల్లించి,బస్ పాస్ సౌకర్యం కల్పించాలని సూచించారు. టీటీడి అధికారుల వేధింపుల కు నిరసనగా తల నీలాలు తీసే క్షౌర వృత్తి దారులు చేస్తున్న ఆందోళన కు నంద్యాల జిల్లా సమితి తరపున మద్దతు ప్రకటించారు. అవినీతికి పాల్పడుతున్న బడా బాబులను వదిలివేసి తమ వృత్తి రీత్యా కాంట్రాక్టు రంగంలో అనేక సంవత్సరాలు పనిచేస్తున్న వీరిని పెర్మనెంట్ చేయాలసింది పోయి అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ లో చేరాలని వత్తిడి చేయడం చాలా దారుణమ న్నారు. అందుకు తిరస్కరించి కోర్టును ఆశ్రయించారనే కక్షతో వీరిని సోదాలు చేసి అవమానించి,వేధించడం ఘోరమైన విషయమని అభిప్రాయపడ్డారు. దాడులు చేసిన విజిలెన్స్ అధికారులపై కేసు నమోదు చేసి వారిని సస్పెండ్ చేయాలని కోరారు. ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి అబ్బాస్, నాయకులు శివన్న,రాఘవేంద్ర నరసింహులు,నాగేష్,మధు పాల్గొన్నారు.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-నందికొట్కూరు : మండలంలోని దామగట్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని విద్యార్థినిలకు శనివారం ఏపీ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదేశాల మేరకు నందికొట్కూరు వైసీపీ యువ నాయకులు ఎక్కల దేవి చంద్ర మౌళి సహకారంతో గ్రామ వైసిపి నాయకులు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థి, విద్యార్థినిలు బాగా చదువుకొని చదువుతోపాటు క్రీడలలో కూడా బాగా రాణిం చాలన్నారు. ఏపీ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి రాష్ట్రంలో క్రీడాలకు చాలా సహకరించడం జరుగుతుందని కాబట్టి విద్యార్థి విద్యార్థినీలు క్రీడాలలో ముందంజలో ఉండి మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. పాఠశాల హెచ్ఎం ఇమ్మానియేల్,గ్రామ వైసిపి నాయకులు మొల్ల హుస్సేన్ మియా,శైలజ,నతానీలు, బాలకృష్ణ, మహబూబ్,మునిస్వామి,రోశన్న, నల్లమల్ల ఏసన్న పాల్గొన్నారు.

7లోగా ధరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-చాగలమర్రి : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు అర్హులైన వారందరు నవంబర్ 7 లోగా తమ ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దారు విజయ్ కుమార్ కోరారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో బిఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 707 మంది పట్టభద్రులు,51 మంది ఉపాధ్యాయులు ధరఖాస్తు చేసుకున్నారన్నారు. బిఎల్ఓలు తమ పరధిలో ధరఖాస్తు చేసుకున్న వారి ఇళ్ళ వద్దకు వెళ్ళి దృవపత్రాలను పరిశీలన చేయాలన్నారు. పరిశీలన నివేదికలను ఈ నెల 31 నాటికి కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈ సమావేశంలో ఈఓఆర్డి నాగేంద్రయ్య,బిఎల్ఓలు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ : కార్తీక మాసం మొదటి శనివారం సందర్భంగా మండలంలోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆర్.జంబుల దిన్నె,ఉయ్యాలవాడ అభయాంజనేయస్వామి,ఇంజేడు లక్ష్మీ వెంకటేశ్వరస్వామి, సుద్ధమల్ల శ్రీలక్ష్మీ నరసింహ కంబగిరిస్వామి ఆలయాల్లో పూజలు నిర్వహించారు. అభిషేకం,కుంకుమార్చన,పంచామృతాభిషేకం,ఆకుపూజ,సింధూర అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అర్చకులు లక్ష్మణస్వామి,భాస్కర్ శర్మ,అనంతయ్య,కమలేశ్ శర్మలు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

రన్ ఫర్ యూనిట్‌ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పగిడాల : సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారము రన్ ఫర్ యూనిట్ 3కె కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో బీవీ రమణ శనివారము ఓ ప్రకటనలో తెలిపారు,. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని ఆయన అన్నారు. అన్ని పాఠశాలల విద్యార్థులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

క్రీడాకారునికి ప్రోత్సాహం అందించిన బీసీ ఇంజరమ్మ

విశాలాంధ్ర-బనగానపల్లె : పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి నివాసంలో బీసీ ఇందిరమ్మ క్రీడాకారిని అభినందించి నగదు ప్రోత్సాహకం అందజేశారు. బనగానపల్లె నియోజకవర్గం లోని కోవెలకుంట్ల పట్టణానికి చెందిన హుస్సేన్ వలి అనే క్రీడాకారుడు నేపాల్ దేశంలో జరిగే అండర్ 19 క్రికెట్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ క్రికెట్ పోటీలు నవంబర్ 4వ తేదీ జరుగుతున్న సందర్భంగా హుస్సేన్ వలి కి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి శుభాకాంక్షలు తెలిపి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కైప రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్డిపీఐ పార్టీ అభ్యర్థిని బలపరచాలి

విశాలాంధ్ర - నంద్యాల : రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్డిపీఐ పార్టీ పట్టభద్రుల అభ్యర్థిని బలపరచాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తీర్మానించారు. ఈ సమావేశానికి పలు జిల్లాల నుండి జిల్లా అధ్యక్షులు,కార్యదర్శులు,రాష్ట్ర కార్యవర్గ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సోషియల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు హాఫీజ్ అతావుల్లాఖాన్, ప్రధాన కార్యదర్శి అబుల్లాఖాన్ అధ్యక్షతన పలు అంశాలపై చర్చించి కార్యచరణ రూపొందించడం జరిగింది. అందులో ముఖ్యంగా పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన కార్యక్రమాలు చేపట్టడానికి తీర్మానించడం జరిగిందని,ఆన్లైన్ ఓటర్ నమోదు సెంటర్లు ఏర్పాటు చేసి పట్టభద్రుల కు సహాయ సహకారాలు అందించడానికి పార్టీ తీర్మానించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ఆరాధనోత్సవాలు

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ : అవధూత బొమ్మన వెంకట సుబ్బారెడ్డి స్వామి 19వ ఆరాధనోత్సవాలు శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు . స్వామివారి చిత్రపటానికి ప్రత్యేక అలంకరణ చేసి ట్రాక్టర్లో ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు. వేణుగోపాలస్వామి ఆశ్రమ నిర్వాహకులు మహానందరెడ్డి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని సుబ్బారెడ్డి నాయనకు పూజలు నిర్వహించారు.

ఎమ్మెల్యే గంగులను సన్మానించిన సోషల్ మీడియా

విశాలాంధ్ర-రుద్రవరం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ సోషల్ మీడియా విభాగంలో కన్వీనర్ గా హనీఫ్,కోకన్వీనర్ గా హరి నారాయణలను శనివారం ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బ్రిజెంద్ర రెడ్డి ని కలసి సోషల్ మీడియా బృందం శాలువా మరియు బొకే లను ఆయనకు అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలని ప్రజల లోకి చేర వేయడంలో సోషల్ మీడియా పాత్ర ఎంతో అమోఘమైనదన్నారు. సోషల్ మీడియా సభ్యులు నాగార్జున రెడ్డి, ధనుంజయ రెడ్డి ,దస్తగిరి యాదవ్, సిరివెళ్ల మండలం కన్వీనర్ చీమల రమేష్ పాల్గొన్నారు.

ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-డోన్ : ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వి. సుంకయ్య ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ, అంగన్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుగుణమ్మలు అన్నారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐటియుసి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) మన భారతదేశంలో మొట్టమొదటి కేంద్ర కార్మిక సంఘం 1920 అక్టోబర్ 31న దేశ వాణిజ్య రాజధాని ముంబాయి నగరంలో పురుడు పోసుకున్నదన్నారు. మొదటి ప్రపంచ యుద్ధం జరుగుతున్న రోజులలో కార్మిక గర్జన ల నుండి ఏఐటీయూసీ ఆవిర్భవించిందని,భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం అందరికన్నా ముందే నినదించి సంఘం ఏఐటీయూసీ అన్నారు. దేశ స్వాతంత్ర్య సముపార్జన కొరకు పోరు కలిపిన మొనగాడి సంఘం కార్మిక హక్కుల కొరకు జీవన ప్రమాణాలు మెరుగుదల కోసం అలుపెరగని పోరాటాలు చేసి కార్మిక వర్గం నేడు అనుభవిస్తున్న సౌకర్యాలను అమల్లో ఉన్న చట్టాలను ఎన్నిటినో సాధించిందన్నారు. ఏఐటీయూసీ నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే కార్మిక వ్యతిరేక రాజకీయ ఆర్థిక విధానాల వల్ల ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు చేయడంలో రోజురోజుకు ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్యను కుదించుకుపోతుందన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కుల పై మునుపెన్నడూ లేని రీతిలో దాడులు జరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సరళీకరణ ఆర్థిక విధానాలకు ప్రభుత్వ రంగ సంస్థల వాటాల విక్రయానికి ఎఫ్ డిఐ వంటి వాటికి వ్యతిరేకంగామ కార్మిక హక్కుల పరిరక్షణ కోసం పెట్టుబడిదారులకు ఇప్పటివరకు కలగా ఉన్న కార్మిక చట్టాలు మార్పు పైన మోడీ ప్రభుత్వం ప్రధాన దృష్టిని కేంద్రీకరించిందన్నారు. ఉద్యోగులనియామకం తొలగింపులో పూర్తి స్వేచ్ఛను యాజమాన్యాలకు దారాదత్తం చేసే నిర్ణయాలు చేసిందని వారు విమర్శించారు. భారతదేశంలో కార్మిక వర్గం నెత్తురు చిందించి ప్రాణ త్యాగాలు చేసి సాధించినటువంటి కార్మిక చట్టాలను రూపుమాపి కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకురావడం చాలా దారుణం అని వారు అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ రంగాలను పరిరక్షించేందుకు కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు దేశవ్యాప్తంగా కార్మికులు పోరాటాలకు సన్నద్ధం కావాలని వారు కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. అక్టోబర్ 31న ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని నంద్యాల జిల్లా అన్ని నియోజకవర్గ కేంద్రాలు మండల కేంద్రాల్లో జెండా ఆవిష్కరణలు, ప్రదర్శనలు,సభలు నిర్వహించి జయప్రదం చేయాలని ఏఐటియుసి శ్రేణులకు కార్మికులకు వారు పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ డోన్ నియోజకవర్గం కార్యదర్శి అబ్బాస్,మరియు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నా వార్డులో ఎవరా వసూల్ రాజా

విశాలాంధ్ర - నంద్యాల : నా వార్డులో నాకు తెలియకుండా వసూళ్లు చేస్తున్న వసూల్ రాజా ఎవరని కౌన్సిల్లో స్వతంత్ర కౌన్సిలర్ శ్యాం సుందర్ లాల్ అధికారులను, చైర్మన్ ను నిలదీశారు. మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం చైర్మన్ షేక్ మాబునిసా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల పట్టణం బాలాజీ కాంప్లెక్స్ లో భవనాలకు మైనర్ల పేరిట అనుమతులు ఇస్తున్నారని కౌన్సిలర్ ఖండే శ్యామ్ సుందర్ లాల్ కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. బాలాజీ కాంప్లెక్స్‌లో పార్క్ జోన్ లో నిర్మించిన భవనంపై వసూల్ రాజా కథనానికి ఇప్పటివరకు ఆ విషయంలో వసూల్ రాజాలు అధికారులా, నేతలా తేల్చి చెప్పాలని డిమాండ్ చేశారు. వసూల్ రాజా విషయాన్ని తేల్చకపోతే ఆబిల్డింగ్ ఎదుట ధర్నా చేస్తానన్నారు. బాలాజీ కాంప్లెక్స్ లో నిర్మాణాలు చేపడుతున్న వారు మామూళ్లు ఇవ్వాలని బెదిరిస్తున్నారని కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. ఎన్టీఆర్ కాంప్లెక్స్ లో గతంలో మిద్దెపైన హోటల్ ఏర్పాటు చేస్తే స్లాబ్ దెబ్బతింటుందని అప్పట్లో హోటల్ మూయించారని,ఇప్పుడు అదే ప్రాంతంలో భారీ హోటల్‌కు ఎలా అనుమతులు ఇచ్చారని ప్రశ్నించారు. 1వవార్డు ప్రజలు ఎంపీ, ఎమ్మెల్యేలకు ఓట్లు వేశారు,టిడిపి అభ్యర్థిని కౌన్సిలర్ గా ప్రజలు గెలిపించడంతో మా వార్డు 18 నెలలు గడిచినా అభివృద్ధికి నోచుకోలేదని కౌన్సిలర్ నాగార్జున పేర్కొన్నారు. పీవీ నగర్ లో మహిళలకు మరుగుదొడ్లు ఏర్పాటుచేయాలని కోరారు. దేవనగర్లో మంచినీరు రెండురోజులకోసారి వస్తున్నాయని సమస్యలను పరిష్కరించాలని కౌన్సిలర్ మహబూబ్ వలి సభ దృష్టికి తీసుకువచ్చారు. మురుగు కాల్వలు శుభ్రం చేయాలంటే ఫుట్ పాత్ పై ఆక్రమణలు తొలగిస్తున్నామని మున్సిపల్ కమీషనర్ రవిచంద్రారెడ్డి పేర్కొన్నారు. 42 వార్డుల్లో ఆక్రమణలుతొలగింపు కార్యక్రమానికి కౌన్సిలర్లు,ప్రజలు సహకరించాలని కమిషనర్ కోరారు. 7 కోట్లతో నంద్యాలలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. వీటిపై స్పందించి చైర్మన్ మాబునిసా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మునిసిపల్ అధికారులు, వైస్ చైర్మన్లు గంగిసెట్టి శ్రీధర్,పాంశావలి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డి లను గెలిపించుకుందాం

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : ప్రజా సమస్యలే ఊపిరిగా ఉంటూ బడుగు బలహీన వర్గాల కోసం పరితపించే ఉద్యమ నాయకులు, చట్టసభలో ప్రజావాణి వినిపించే నాయకులు పోతుల నాగరాజు, కత్తి నర్సింహారెడ్డిలను ఎమ్మెల్సీ ఎన్నికల్లోమొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకుందామని ఎస్టియు జిల్లా కార్యదర్శి మౌలాలి,నాయకులు వరప్రసాద్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సుధాకర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, జిల్లా కార్యదర్శి ఏ రణధీర్,బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి రఘు రాముడు యాదవ్ లు అన్నారు. శనివారం పట్టణంలోని ధనుంజయ మీటింగ్ హాల్ నందు ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయానికాంక్షిస్తూ సన్నహాక సమావేశం యూటీఎఫ్ మండల అధ్యక్షులు జాకీర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనరుల ఉద్యమాల ద్వారా సాధించుకున్న హక్కులను ప్రభుత్వం అధికార బలంతో హరించి వేస్తుందని అన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించిందని విమర్శించారు. పాఠశాలల విలీనం పేరుతో ఉపాధ్యాయుల పోస్టులను ఖాళీల సంఖ్యను తగ్గించే కుట్ర చేసిందన్నారు. ప్రజా ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు ధ్యేయంగా పోరాటాలు చేస్తున్నారని తెలిపారు. పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డి లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయ,ఉద్యోగ,కార్మిక,విద్యార్థి,యువజన సంఘాలనాయకులు పిలుపునిచ్చారు. సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్,బీసీ సంఘం నాయకులు శివకృష్ణ,ఎస్టియు మైనార్టీ కన్వీనర్ నూరుల్లా,ఎస్టియు మండల అధ్యక్షులు ఏ.అస్లాం, ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్ నాయక్, గోపాలకృష్ణ, యుటిఎఫ్ మండల కార్యదర్శి అమీర్, నాయకులు బాలాజీ రావు, బొజ్జయ్య, శ్రీనివాసులు, రాజశేఖర్ గౌడ్, ప్రైవేటు స్కూల్ టీచర్ అహ్మద్ హుషాన్, ఐలు నాయకులు భాస్కర్, మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ నాయకులు ప్రసాద్, సిఐటియు నాయకులు సురేంద్ర, పాల్గొన్నారు.

హామీలను గాలికి వదిలేసిన ఘనత వైసిపిదే

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : అన్ని వర్గాల ప్రజలను వంచించిన ఘనత జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి కుటుంబానికి దక్కుతుందని టిడిపి నాయకులు విమర్శించారు. శనివారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయం నందు టిడిపిమండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నంద్యాల రామేశ్వర రెడ్డి, ప్రచార కార్యదర్శి వి ఆర్ లక్ష్మిరెడ్డి లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ నిజాలు మాట్లాడితే వైకాపా నాయకులు ఉలికిపాటు ఎందుకు పడుతున్నారన్నారు. ఎర్రబోతుల కుటుంబానికి రాజకీయ బిక్ష పెట్టింది టిడిపి పార్టీయని అన్నారు. మాజీ సీఎం చంద్రబాబు నాయుడుని విమర్శించే స్థాయి జడ్పీ చైర్మన్‌కు లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఇటీవల గోరుమానపల్లె సభలో లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పుకోలేక చౌకబారు విమర్శలు చేస్తున్నారన్నారు. రాంకో,అల్ట్రాటెక్‌లో కాంటాక్ట్‌లు చేస్తు కమిషన్లు పొందుతున్నది ఎవరో అందరికీ తెలుసు అన్నారు. రాంకో రైల్వే కాంట్రాక్టర్ ద్వారామామ,అల్లుళ్లు కమిషన్లు పంచుకుంటున్నది నియోజవర్గ ప్రజలందరికీ తెలుసు అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, మాజీ ఎమ్మెల్యే బీసీ విమర్శిస్తే మీ స్థాయి పెరగదన్నారు. గత ఎన్నికల ప్రచారం లో చల్ల రామకృష్ణారెడ్డి,ఎమ్మెల్యే కాటసాని,ఎర్రబోతుల వెంకటరెడ్డిలు రాయల్టీ చెక్‌పోస్ట్ ఎత్తివేసి రాయల్టీ లేకుండా చేస్తామని ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని గెలిచిన తర్వాత ప్రజలను,గని కార్మికులను, యజమానులను వెన్నుపోటు పొడిచిన ఘనత మీ పార్టీ వారిదే అన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో సిసి రోడ్లను నిర్మిస్తే వాటి బిల్లులలో కమిషన్ తీసుకున్న ఘనత మీకే పార్టీ నాయకులకే తగకుతుందన్నారు. రాంకోనుండి 35 కోట్ల రూపాయలు బాధిత రైతులకు ఇప్పించిన ఘనత బీసీ దన్నారు. మా నాయకుడు బిసి ఎలాంటి కమిషన్లు తీసుకోలేదని కొలిమిగుండ్ల లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలోప్రమాణం చేయడానికి మా నాయకుడు సిద్ధంగా ఉన్నాడని, మీరు కమిషన్లు తీసుకోలేదని ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నారని సవాల్ విసిరారు. సమావేశంలో. టిడిపి నాయకులు కృష్ణ రంగారెడ్డి, హుస్సేన్ రెడ్డి, అందే రాము,నంద్యాల ప్రసాద్, అంబటి ప్రకాశ్ రెడ్డి, కళ్యాణ్ రెడ్డి, కోటపాడు శివరాం రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధి పనులపై బహిరంగ సభ

విశాలాంధ్ర-అవుకు : అవుకు మండలంలో 2020-21,2022-22 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి, పంచాయతీరాజ్, వైకెపి, నాడు నేడు, ఆర్డబ్ల్యుఎస్ శాఖలలో జరిగిన పనులపై మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో శనివారం సామాజిక బహిరంగ సభను మండల అభివృద్ధి అధికారి అజామ్ ఖాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ రామచంద్రారెడ్డి, అడిషనల్ పీడీ (వాటర్ షెడ్) సలీం భాష, విజిలెన్స్ అధికారి సిద్ధలింగమూర్తి, ఏపీడీలు సాంబశివరావు, శ్రీవిద్య, ఎన్ఆర్ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ముఖమల్ల పుల్లారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు తెలుగు రామప్ప లు పాల్గొన్నారు. ఈనెల 14వ తేదీ నుండి 28వ తేదీ వరకు మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన పనులపై ఎస్ఆర్పి లోకేష్ ఆధ్వర్యంలో సామాజిక తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో హనీఫా, పశు వైద్యాధికారి డాక్టర్ భారతీదేవి, ఆర్డబ్ల్యూ ఎస్ కరీముల్లా, పంచాయతీరాజ్ ఏఈ భాష, డిఆర్పీలు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి సహకరించండి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కమిషనర్ ఏ.వి రమేష్ బాబు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు ఆస్తి పన్ను, నీటి పన్ను తదితర వాటిని చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వచ్చే నెల ఒకటో తేదీ నుంచి ఫ్లెక్సీలను ముద్రించరాదన్నారు. ప్లాస్టిక్ ఫ్లెక్సీల వల్ల పర్యావరణం దెబ్బతింటుందని అలాగే ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను సైతం ప్రజలు వాడకూడదన్నారు. ఫ్లెక్సీలు ముద్రించేవారు ప్లాస్టిక్‌ల పై ముద్రించకుండా వస్త్రాలపై ముద్రణ నిర్వహించుకోవాలన్నారు. నవంబర్ ఒకటో తేదీ నుంచి ఎవరైనా ప్లాస్టిక్ ఫ్లెక్సీలను ముద్రిస్తే,ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను విక్రయిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని అలాగే జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. ఈ విషయాలపై ప్రజలకు,వ్యాపారస్తులకు అవగాహన కలిగించామని అందువల్ల అన్ని వర్గాల ప్రజలు మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలన్నారు.

స్పందించిన అధికారులు

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర-వెలుగోడు : పట్టణంలో ని సి.పి.నగర్ లో విద్యుత్ స్తంభం వంగిందని,అందువల్ల ప్రమాదం పొంచి ఉందని,పట్టించుకోండి శుక్రవారం వార్త ప్రచురితమైనది. విద్యుత్ ఏ.ఇ రవీంద్ర నాయక్ ఆధ్వర్యంలో సిబ్బంది విద్యుత్ స్తంభాన్ని సరిచేశారు. దింతో కాలనీవాసులు విద్యుత్ అధికారులకు, సిబ్బంది కి కృతజ్ఞతలు తెలిపారు.

ఆసుపత్రులలో కాన్పుల సంఖ్యను పెంచాలి

విశాలాంధ్ర-అవుకు : పట్టణంలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆంధ్ర ప్రదేశ్ వైద్య విధాన పరిషత్ నంద్యాల జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ జఫ్రుల్లా శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని సిబ్బంది అటెండెన్సు, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పుల సంఖ్యను అధికంగా పెంచాలని సిబ్బందికి ఆదేశించారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలను వసతులను ఆయన పరిశీలించారు. తల్లి బిడ్డ సురక్షితంగా ఉండేలా సేవలు కొనసాగించాలని తెలిపారు. అవుకు ఆసుపత్రిలో మరి కొన్ని సేవలను అందించేందుకు త్వరలోనే డాక్టర్లను, సిబ్బందిని నియమించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని అన్నారు. డాక్టర్ చాణిక్య నాయక్,స్టాఫ్ నర్సులు అనసూయమ్మ, ఉమామహేశ్వరి,సీనియర్ అసిస్టెంట్ శంకరమ్మ,సిబ్బంది పాల్గొన్నారు.

నవంబర్ 12న లోకా అదాలత్

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : నేషనల్ లోక అదాలత్ ను కచ్చిదారులు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి వి.వెంకటేశ్వరరావు, జూనియర్ సివిల్ జడ్జి రఘునాథ్ లు అన్నారు. శనివారం పట్టణంలోని కోర్టు ఆవరణంలో న్యాయవాదులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయవాదులు తమ కచ్చిదారులతో వీలైనన్ని కేసులు రాజీమార్గాన పరిష్కారం అయ్యే విధంగా చూడాలని తెలిపారు. కచ్చిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తమ కేసులను రాజీ పూర్వకంగా పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ సదస్సులో బార్ సెక్రటరీ శంకర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

కాశీకి వెళ్లి వస్తు కాటికి

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ : మండల కేంద్రం ఉయ్యాలవాడకు చెందిన విశ్రాంతి ఉద్యోగి కాశీయాత్రకు వెళ్లి తిరిగిరాని లోకాలకు వెళ్ళాడు. ఈనెల 16వ తేదీన తపాల శాఖ విశ్రాంత ఉద్యోగి రామాయణం వెంకటరమణ(66) భార్య విజయ కుమారితో కలిసి కాశి యాత్రకు వెళ్లారు. కాశి, తదితర పుణ్యక్షేత్రాలను సందర్శించి తిరుగు ప్రయాణంలో ఈనెల 28వ తేదీన శుక్రవారం మధ్యప్రదేశ్ రాష్ట్రం కత్వ వద్ద అనారోగ్యానికి గురయ్యాడు. అక్కడ ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాలని బంధువులు పేర్కొన్నారు. ఈయన మృతి పట్ల ఆళ్లగడ్డ, ఉయ్యాలవాడ తపాలా శాఖ ఉద్యోగులు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఆదివారం ఉయ్యాలవాడలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు బంధువులు పేర్కొన్నారు.

కార్తీకమాస పూజా కరపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-చాగలమర్రి : పట్టణంలోని రామలింగేశ్వరాలయంలో కార్తీక మాస పూజా కార్యక్రమాల కరపత్రాలను ఆలయ ధర్మకర్త రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. స్థానిక ఆలయంలో కరపత్రాలను ఆవిష్కరించి పూజా కార్యక్రమ వివరాలను తెలిపారు. కార్తీక పౌర్ణమి రోజు జ్వాలా తోరణం నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీనివాసులుగౌడ్,వీరంరెడ్డి ప్రసాద్రెడ్డి,పసుల ప్రసాద్, పగిడాల బాబు, శ్రీధర్రెడ్డి, బిచ్చాల శ్రీనివాసులు, చక్రపాణిగౌడ్ పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : డెంగ్యూ మలేరియా తదితర వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకట్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ అర్బన్ పిహెచ్‌సి పరిధిలో ప్రజలకు అన్ని సేవలు అందిస్తున్నామన్నారు. మలేరియా, డెంగ్యూ పరీక్షలు చేసి దానికి తగ్గట్లుగా వారికి వైద్య చికిత్సలు అందిస్తున్నామన్నారు. అర్బన్ పీహెచ్సీ లోని అన్ని వార్డులలో ఏఎన్ఎం,ఆశ వర్కర్లు ప్రతి శుక్రవారం ఇంటింటికి వెళ్లి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఎవరైనా రోగికి అనుమానంగా ఉంటే శాంపిల్స్ తీసి నిర్ధారణ చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ప్రజలలో కూడా బాగా అవగాహన పెరిగిందని డెంగ్యూ,మలేరియా కేసులు నమోదు కావడం లేదన్నారు. ప్రస్తుతం చలికాలం కావున ప్రజలు దోమల వలన ఇబ్బంది పడకుండా దోమతెరలు వాడాలన్నారు.

పంటలకు మద్దతు ధర కల్పించాలంటూ దర్నా

విశాలాంధ్ర-దేవనకొండ రైతులు పండించిన అన్నిరకాల పంటలకు మద్దతు ధర ప్రకటించాలని ఏపి రైతుసంఘం అద్వర్యంలో తహశీల్దారు కార్యాలయం ఎదుట శనివారం దర్నా చేశారు.ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా సహాయకార్యదర్శి ఎం.జగదీష్, మండల కార్యదర్శి శివశంకర్ లు మాట్లాడుతూఅతివృష్టి, అనావృష్టి వల్ల నష్టపోయిన రైతాంగం నష్టపోవడం జరిగిందన్నారు. మార్కెట్‌లో పత్తి క్వింటాల్ ధర రూ.10వేల రూపాయలు అమ్ముడుపోతుంటే రాష్ట్ర ప్రభుత్వం పత్తి పంట కనీస మద్దతు ధర 6,320 రూపాయలు ప్రకటించడం హాస్యస్పదమన్నారు.పత్తి ఎదుగుదల సమయం జూన్,జులై,ఆగష్టు మాసాల్లో వర్షం సరిగ్గా కురవలేదు. చెట్టు ఎదుగుదల లేక నాలుగులేదా అయిదు కాయలు కంటే ఎక్కువ కాయలేదు. సెప్టెంబర్ నుండి అక్టోబర్ మొదటి వారం వరకు కురిసిన అధిక వర్షాలు వల్ల గట్లు తెగి పంటలు నీట మునిగి ఉన్న అరకొర కాయలు కూడా కుళ్ళి పోవడంతో పంట నామమాత్రంగానే ఉందన్నారు.పండింది కొద్దిగా అయిన కనీసం పెట్టుబడి అయిన వస్తోందనుకున్న రైతుకు ప్రభుత్వం సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేసి రూ. 6,320 మాత్రామే కొనుగోలు చేస్తామని ప్రకటించడం వల్ల మిల్లులు,ప్రయివేటు వ్యాపారులు పత్తి ధరను తగ్గిస్తుండటంతో ధర కుడా లేకపోవడం పెన్నంలోంచి పోయిలో పండ చందంగా రైతు పరిస్థితి మారిందన్నారు. అనంతరం ఆర్.ఐ కి వినతిపత్రాన్ని అందచేశారు.మండల అధ్యక్షుడు జె.ఇబ్రహీం అధ్యక్షత వహించగా కార్యక్రమంలో నాయకులు బూసల నాగరాజు, ఎం.రాజు,ఆంజనేయులు, రామాంజనేయులు, వెంకటేష్,చిన్న నర్సయ్య, పెద్ద నర్సయ్య, నరసింహులు, రాజాక్, మస్తాన్ వలి, లక్ష్మణ స్వామి,తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీని విజయవంతం చేద్దాం

ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి జి.రంగన్న

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : విద్యా,ఉపాధి హక్కుల సాధనే లక్ష్యంగా నవంబర్ 25న ఏఐఎస్ఎఫ్ - ఏఐవైఎఫ్ తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి జి.రంగన్న విద్యార్థులకు పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సమావేశం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న అధ్యక్షతన జరిగింది.బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యా విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని జి.రంగన్న డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక విద్యారంగాన్ని మరింత అజ్ఞానంలోకి నెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని ఆగమేఘాల మీద తీసుకొచ్చి దానిని అమలు చేసి విద్యార్థుల మెదళ్లను మరింత చీకట్లోకి నెట్టడం సరైన పద్ధతి కాదన్నారు. దేశంలో శాస్త్రీయత అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఇలాంటి విద్యా విధానాలను తీసుకొని వస్తే, మూఢనమ్మకాలను పెంచి పోషించే పరిస్థితులు ఉన్నాయన్నారు. అంతేకాకుండా మతాన్ని విద్యార్థులపై రుద్ది, విద్యార్థుల్లో ఉండే ఐక్యతను విడదీసి, విద్యార్థి దశ నుంచే మత కల్లోహాలు సృష్టించడం జరుగుతుందని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని బిజెపి పాలిత దేశాలు వ్యతిరేకిస్తున్నప్పటికీ మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేయడం రాష్ట్రంలో ఉండే విద్యారంగానికి తూట్లు పొడవడమే అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక విద్యారంగాన్ని భ్రష్టు పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ తానా అంటే రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి తందాన అనే పరిస్థితులు ఉన్నాయని అన్నారు. పాఠశాలల అభివృద్ధి పేరుతో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు వత్తాసు పలకడం సిగ్గుచేటు అన్నారు. కేవలం ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల అభివృద్ధికి కృషి చేశారని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.రాష్ట్రంలో పాఠశాలలో విలీనం చేసి, విద్యార్థులు మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొనేందుకు కారణమయ్యాడని అన్నారు. తక్షణమే ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసి, మూసివేసిన పాఠశాలలను పునః ప్రారంభించి పేద బడుగు బలహీన వర్గ విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడాలని వాళ్ళు సూచించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఈ.శ్రీరాములు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్, అల్తాఫ్,థామస్, జిల్లా సహాయ కార్యదర్శి సాబీర్ భాషా,విజయేంద్ర,రంగస్వామి జిల్లా సమితి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : స్థానిక వెంకయ్య పల్లి రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాల నందు శనివారం నిర్వహించిన కాగ్నిజెంట్ క్యాంపస్ ప్లేస్మెంట్ లో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. సి టి ఎస్ జనరల్ సి కేటగిరీలో ప్లేస్మెంట్లో 19 మంది విద్యార్థినీలు ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. బీటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్న తమ విద్యార్థినిలు 4.5 లక్షల వార్షిక ఆదాయం ఉన్న క్యాంపస్ నందు ప్లేస్మెంట్ సాధించడం పట్ల కళాశాల చైర్మన్ జీవీఎం మోహన్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ వై పాండురంగయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఇ శ్రీనివాసమూర్తి, ఉషశ్రీ, ఇందిరా ప్రియదర్శిని ఆయా శాఖల విభాధిపతులు పాల్గొన్నారు.

పశువులు మృతి

విశాలాంధ్ర-కృష్ణగిరి : మండల పరిధిలోని కోయలకొండ గ్రామంలో లంపి వైర సోకి మూడు పశువులు మృతి చెందినట్లు గ్రామస్తులు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ లంపి వైరస్ వచ్చిన పశువులకు బొబ్బలు వచ్చి మృత్యువాత పడుతున్నాయన్నారు .ఇంకా గ్రామంలో చాలా పశువులకు లంపి వైరస్ సోకినావి ఉన్నాయన్నారు. వైద్య అధికారులు తక్షణమే లంపి వైరస్ అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. లంపి వైరస్ తో మృతి చెందిన పశువుల విలువ రైతులు బైటిగేరి పోతులూరయ్య ఎద్దు 50వేలు, దుప్పటి శ్రీరాములు కోడెదూడ 60వేలు, బోయ కృష్ణ ఆవు 20వేలు నష్టపోయినట్లు వారు తెలిపారు.

కన్నుల పండువగా శివనామ సంకీర్తన

విశాలాంధ్ర-కర్నూలు బళ్లారి చౌరస్తా : జిల్లా శివారులోని పెద్దటేకూరు గ్రామ పొలిమేరలో వెలసిన సద్గురు పరిపూర్ణ తాండవ నాగలింగ శివాచార్య స్వాములవారి శివ జీవైక్యమఠం వారి రుక్మిణి పాండురంగ స్వామి ఆలయ ప్రాంగణం భక్తుల కోలాహలంతో పండుగ వాతావరణం నెలకొంది.7 రోజులపాటు జరగనున్న ఓం గురు సిద్ధ రామ నమశివాయ నామ సంకీర్తన సప్తహా కార్యక్రమాన్ని శనివారం ఉమామహేశ్వర పీఠం పీఠాధిపతులు సద్గురు నిత్యానంద భారతి స్వాములవారు పతాకావిష్కరణ ,అఖండ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. అంతకుముందు నిర్వాహకులు సద్గురు యల్లప్ప స్వామి ఆధ్యాత్మిక ప్రవచనాల ఉపన్యాసకులకు రుక్మిణి పాండురంగ స్వాముల వార్ల చిత్రపటాలను బహుకరించారు.

ప్రజా సమస్యల పోరాటానికి ఎల్లవేళలా సిద్ధం

విశాలాంధ్ర-హొళగుంద : ప్రజలు విద్యార్థుల సమస్యల పోరాటానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు శ్రీరంగ అన్నారు. కర్నూల్ జిల్లా సిపిఐ పార్టీ కార్యాలయంలో శనివారం ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సమావేశం జరిగింది సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యుల శ్రీరంగ ఉపాధ్యాయుల సమస్యలను పాఠశాలల సమస్యలను పరిష్క రించాలంటూ జాతీయ జిల్లా ఏఐఎస్ఎఫ్ నాయకులకు విన్నవించారు. సమస్యలు ఎక్కడ ఉన్నా అక్కడ ఏఐఎస్ఎఫ్ జెండాతో విద్యార్థులకు అండగా ఉంటామని అన్నారు.

గద్వాల సోమన్నకు సన్మానం

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు : పెద్దకడబూరు మండల పరిధిలోని హెచ్.మురవణి ఉన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త గద్వాల సోమన్నకు కె. వి.అర్. కళాశాల,కర్నూలులో ఘన సన్మానం జరిగింది. నిఖిలేష్ ఎడ్యుకేషనల్ తెలుగు అకాడమీ వారి ఆధ్వర్యంలో "నవయుగ కవి చక్రవర్తి గుఱ్ఱం జాషువా రచనలు-సామాజిక ప్రయోజనాలు" ఒక్క రోజు సెమినార్ లో ముఖ్య వక్తగా పాల్గొన్న గద్వాల సోమన్నకు ఆ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఇందిరా శాంతి, కల్కూర చంద్రశేఖర్, ఆ సంస్థ అధ్యక్షులు మట్టిలేటి,కార్యదర్శి మనోహర్,తెలుగు అధ్యాపకులు పార్వతీదేవి,హనుమంతప్ప,డా.హరికిషన్ లు సత్కరించారు. సోమన్న రచించిన పుస్తకం ఆవిష్కరించారు.తాను రచించిన దాదాపు 200 పుస్తకాలు విద్యార్థులకు గద్వాల బహుకరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అతిథులు,సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పత్తికొండ పరిశీలకుడుగా పురుషోత్తంరెడ్డి

విశాలాంధ్ర-పెద్దకడబూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పత్తికొండ నియోజకవర్గం పరిశీలకుడుగా పెద్దకడబూరు మండల పరిధిలోని కంబదహోల్ గ్రామానికి చెందిన వ్యవసాయ సలహా మండలి చైర్మన్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తంరెడ్డి ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల సహాయ సహకారాలతో పత్తికొండ నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అలాగే పలువురు అభినందనలు తెలిపారు.

రేపు గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-మద్దికెర : మండల పరిధిలోని మదనంతపురం గ్రామంలో రేపు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నరసింహారావు మూర్తి తెలిపారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పత్తికొండ శాసన సభ్యురాలు కంగాటి శ్రీదేవి వస్తున్నారని తెలిపారు.అలాగే మంగళవారం బసినేపల్లి గ్రామంలో మధ్యాహ్నం 3గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అందువల్ల అన్ని శాఖల మండల స్థాయి అధికారులు,గ్రామస్థాయి అధికారులు,సర్పంచ్,ఎంపీటీసీ,ఆయా గ్రామ సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

చంద్రబాబును కలిసిన గుడిసి కృష్ణమ్మ

విశాలాంధ్ర-ఆదోని రూరల్ : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఓడుతామేమొనని భయం గుప్పెట్లో సీఎం జగన్ మోహన్ రెడ్డి ఉన్నారని టిడిపి నియోజకవర్గ మాజీ ఇంచార్జి గుడిసి కృష్ణమ్మ అన్నారు. శనివారం అమరావతి టిడిపి కార్యాలయంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబును కలిసి నియోజకవర్గంలో ఎదుర్కొంటున్న సమస్యలపై, వాల్మీకి ఎస్టీ రిజర్వేషన్ పై సుదీర్ఘంగా ఆమె చర్చించినట్లు చెప్పుకొచ్చారు.వాల్మీకి ఎస్టీ రిజర్వేషన్ బిల్లును టిడిపి ప్రభుత్వమే అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు సిఫారసు చేసిందని,వాల్మీకుల ఓట్లను కల్లబొల్లి కార్యక్రమాలతో దండుకునేందుకు వైసిపి ప్రభుత్వం హై డ్రామ ఆడుతుందని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్రంతో పోరాడి ఎస్టీ రిజర్వేషన్ సాధించడం తధ్యమన్నారు.రాష్ట్రంలో జరుగుతున్న దౌర్జన్య అక్రమాలను ప్రజలు భరించలేక ఎన్నికల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని వ్యాఖ్యానించారు.చంద్రబాబు సానుకూలంగా స్పందించి భరోసా ఇచ్చినట్టు తెలియజేశారు.

వైసీపీ కౌన్సిలర్లతో టీడీపీ కౌన్సిలర్ వాగ్వాదం

సమావేశం నుండి వాకౌట్

విశాలాంధ్ర- ఆదోని : ఆదోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో శనివారం చైర్‌పర్సన్ శాంత అధ్యక్షతన 18 అంశాలతో కూడిన అజెండాపై సమావేశం జరిగింది. పట్టణంలోని 1వ వార్డులో 2015లో స్వచ్ఛ భారత్ కింద మంజూరైన మరుగుదొడ్లపై ఉన్నతాధికారులు విచారణ చేస్తున్నారని మా వార్డులో జరిగిన అవినీతిపై ఆరా తీసి వార్డులో మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టేలా చూడాలని 1వ వార్డు టీడీపీ కౌన్సిలర్ పార్వతీ మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకో రాగా ఎంఈ నాగభూషణంరెడ్డి పట్టణంలో 3300 మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టారని, దీనిపై విజిలెన్స్ అధికారులు విచారణ చేపడుతున్నారని సమాధానం చెప్పారు. 1వ వార్డులో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలని కౌన్సిలర్ ప్రశ్నించగా, టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై మీరు కౌన్సిల్ సమావేశంలో మాట్లాడడం సంబంధం లేని విషయమని వైకాపా కౌన్సిలర్లు చెప్పగా టీడీపీ కౌన్సిలర్ వైకాపా కౌన్సిలర్‌తో గట్టిగానే వాదోపవాదాలు చేశారు. కౌన్సిల్ సమావేశంలో నేను అధికారులను అడుగుతుంటే మీరెందుకు సమాధానం చెబుతారని వైకాపా కౌన్సిలర్‌తో వాగ్వాదం అనంతరం సమావేశం నుండి వాకౌట్ చేశారు. పట్టణంలోని అన్ని వార్డులలో బర్త్ అండ్ డెత్ సర్టిఫికేట్లు జారీ చేయడంలో జాప్యం జరుగుతోందని, సంబంధిత అధికారిని వచ్చి సర్టిఫికేట్ పొందడం ఎలా అంటే ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, ఓటరు కార్డు తప్పులు వున్నాయని చెప్పి సర్టిఫికేట్‌లు జారీ చేయకపోతే ఎలా అని అడిగితే వున్నతాధికారులకు, మా పార్టీ నాయకులకు ఫిర్యాదు చేయడం ఏమిటని 29వ వార్డు కౌన్సిలర్ బాలాజీ అధికారులను ప్రశ్నించారు. బర్త్ అండ్ డెత్ సర్టిఫికేట్‌లు ఎలా పొందాలో సచివాలయ ఉద్యోగస్తులతో పాటు వాలంటరీలకు అవగాహన కల్పించాలని కోరగా అన్ని వార్డుల సెక్రటరీలతో సమావేశం ఏర్పాటు చేసి పూర్తి వివరాలు తెలియజేస్తామని కమీషనర్ సమాధానమిచ్చారు. కౌన్సిల్ సమావేశంలో ప్రజా సమస్యల కోసం నిరంతరం అధికారులను ప్రశ్నించడం పని చేయించుకోవడం మా బాధ్యత అని కౌన్సిలర్ బాలాజీ అన్నారు. అజెండాలో 10వ అంశాన్ని సభ్యులు వాయిదా వేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు నరసింహులు, గౌస్, మున్సిపల్ కమీషనర్ రఘునాథ్‌రెడ్డి, మున్సిపల్ మేనేజర్ భాస్కర్‌రెడ్డి, ఆర్ఓ అస్లాంబాష, డీఈ రాజునాయక్, ఏఈ కృపాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ హరినాథ్, ఏఎస్ఓ తదితరులు పాల్గొన్నారు.

క్షురకులపై ఎస్మా ప్రయోగిస్తా మని బెదిరించడం దారుణం

విశాలాంధ్ర-కర్నూలు : తిరుమల టిటిడి లో విజిలెన్స్ తనిఖీలు చేసి తమను అవమానించినందుకు నిరసనగా ధర్నా చేసిన క్షురకులపై ఎస్మా ప్రయోగిస్తామని ఈఓ ఏవి ధర్మారెడ్డి బెదిరించడం పట్ల చేతి వృత్తిదారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు ఒక ప్రకటనలో ఖండించారు. టీటీడీ లో అవినీతికి పాల్పడుతున్న తిమింగళాలను వదలి పిచ్చుకపై బ్రహ్మాస్త్రం ప్రయోగిస్తామని చందంగా క్షురకులను బెదిరించడం చాలా అన్యాయం.సమస్యల పరిష్కారం కోసం నిరసన తెలియచేయడం ప్రాథమిక హక్కు కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న క్షురకులు తమను పెర్మనెంట్ చేయాలని కోరుతుండగా,తిరస్కరించి అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ లో చేరాలని టిటిడి యాజమాన్యం వత్తిడి చేస్తునందుకు నిరసనగా కోర్టును ఆశ్రయించారు. దీన్ని సహించలేక విజిలెన్స్ వారితో సోదాలు నిర్వహించినందుకు నిరసనగా ధర్నా చేశారు.సామరస్యంగా క్షురకులతో చర్చించి పరిష్కరించకుండా ఎస్మా ప్రయోగిస్తామని ఈ ఓ బెదిరిస్తున్నారు.ఇప్పటికయినా క్షురకులకు కనీస వేతనం నెలకు 26వేలు రూ.లు చెల్లించాలని, ఉచిత బస్ పాస్ సౌకర్యం కలిగించాలని,అనేక సం. రాలుగా సేవలందిస్తున్న వీరిని పెర్మనెంట్ చేయాలని చేతి వృత్తి దారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అరికెర గురుకుల పాఠశాలకు నిధులు మంజూరు చేయాలి

విశాలాంధ్ర - ఆదోని : ఆలూరు మండలం అరికెర బాలురు గురుకుల పాఠశాల అభివృద్ధి కొరకు రెండు విడత నాడు నేడు నిధులు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ కర్నూలు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శనివారం అయినా పాఠశాలను తనిఖీ చేసి అనంతరం మాట్లాడుతూ అరికెర బాలురు గురుకుల పాఠశాలలో మంచి సౌకర్యాలు ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం మరియు కర్నూలు జిల్లా కలెక్టర్, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ గారు 650 మంది విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని నాడు నేడు కింద నిధులు మంజూరు చేసి సహకరించాలని అన్నారు. గతంలో నాడు నేడు కింద అభివృద్ధి పనులు కొద్ది వరకు జరిగాయని మరింత అభివృద్ధి పనులు జరగాలంటే కర్నూలు జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు , ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ బాలుర గురుకుల పాఠశాలలో దాదాపు 650 మంది విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని రెండో విడత కింద నాడు నేడు నిధులు మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, వార్డెన్ రామాంజనేయులు, ప్రదీప్ కుమార్ టీజీటీ సాంగిక, టీ అచ్చయ్య,పి నాగశేషు,ఎస్ మురళి మోహన్ పిఈటీ, నరసింహులు పాల్గొన్నారు.

మండలంలోనిఇంగలేదాహల్లో శనివారం రైతు మిరప పంట రక్షణ కోసం బింద లతో నీటిని పోశారు ఎల్ఎల్సీ కాలువలో అధికారులునీటి సరఫరా నిలిపివేయడంతో రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఎల్ ఎల్ సి నీటి ఆధారంగా వరి మిరప పొద్దు తిరుగుడు తదితర పంటలు వేసుకున్నామని పంటలు పొట్టదశలు, కాయ దశలో ఉన్నాయని సరైన సమయంలో నీరు నిలిచిపోవడం వల్ల ఆర్థికంగా నష్టపోతున్నామని రైతులు సకరప్ప చిన్నన్న తెలిపారు. మిరప పంటకు ఎల్ఐసి నీరు లేకపోవడంతో రైతు బిందెలతో నీటిని పోశారు మిరప పంట ఎండిపోతుందని రైతు ఆవేదన చెందారు.

విశాలాంధ్ర-హొళగుంద

నాడు నేడు రెండో దశ పనులను వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-నందవరం : మండలంలో జరుగుతున్న మనబడి నాడు నేడు పనులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వేగవంతం చేయాలని జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ వేణుగోపాల్ అన్నారు. శనివారము నందవరం మండల విద్యాధికారి కార్యాలయం నందు ఎంఈఓ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో మనబడి నాడు నేడు దశ 2 పనులపై పునః సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .మండలంలో మనబడి నాడు నేడు దశ 2 కింద అదనపు తరగతి గదులు, మనబడి నాడు నేడు, ప్రహరీ గోడల నిర్మాణాలకు సంబంధించి 18.53 కోట్ల రూపాయలు ప్రభుత్వము మంజూరు చేశారని.ముందుగా రివాలింగ్ ఫండ్ కింద 3.63 కోట్ల రూపాయలను మంజూరు చేయగా 2.37 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. కావున ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ కలిసి మనబడి నాడు నేడు పనులను ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి సక్రమంగా సకా లంలో పూర్తి చేయాలన్నారు. ఇందులో ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత జిల్లా అధికా రులను సంప్రదించి పూర్తిచేయాలని కోరారు. సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారి శ్రీనివాస రెడ్డి,మండల పీఆర్ ఏఈ జయన్న,ఐసీడీస్ అధికారిణి సుచరిత,ఎపియమ్ వీరన్న ,సీఆర్పీలు ఉరుకుందు,అనిల్ కుమార్,మహేశ్వరి,ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ ,ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులకు పరిహారం అందించాలి

విశాలాంధ్ర-క్రిష్ణగిరి : అధిక వర్షాల వలన నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే అందించాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి రవి మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో క్రిష్ణగిరి తాసిల్దార్ కార్యాలయంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మస్తాన్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ మిరప, ఉల్లి, కంది,వేరుశనగ, పత్తి, తదితర పంటలు పూర్తిగా నష్టపోయినట్లు వారు తెలిపారు. ఎకరాకు 50 వేల నుండి 60 వేల దాకా నష్టపరిహారాన్ని అందించాలని ఆయన డిమాండ్ చేశారు సిపిఐ కార్యకర్తలు సుంకన్న, నాగేంద్ర, మల్లికార్జున, భాష ఉన్నారు.

వెర్రి తెగులు నివారణ చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర-మద్దికెర : మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రస్తుతం సాగు చేస్తున్న కంది పంట పూత మరియు తొలి కాయ దశలో ఉందని,కంది పంటకు నల్లి ద్వారా వెర్రి తెగులు వచ్చే అవకాశం ఉందని అందువల్ల రైతులు ముందస్తుగా సరైన మందులు వాడి పంటను కాపాడుకోవాలని మద్దికెర మండల వ్యవసాయ అధికారిణి హేమలత తెలిపారు. శనివారం మద్దికెర గ్రామంలోని కంది పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నల్లి ద్వారా సంక్రమించే వెర్రి తెగులు సోకితే ఆకులు పసుపు రంగులోకి మారి,అక్కడక్కడా పచ్చగా, ఉబ్బెత్తుగా ఏర్పడుతాయన్నారు.ఈ తెగులు సోకితే పూత రాక మొక్కలు గిడస బారుతాయన్నారు.అందువల్ల డైకోఫాల్ 5 మిల్లి లీటర్లు లేదా పొడి గంధకం 3 గ్రాములు లేదా కేరాతేన్ 3 మిల్లి లీటర్లు ఒక లీటర్ నీటికి కలుపుకొని మొక్కలు బాగా తడిచే టట్లు పిచికారీ చేసుకోవాలని సూచించారు.

గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-దేవనకొండ రూరల్ : గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం దేవనకొండ మండలం కరివేముల గ్రామంలో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరాం,గుమ్మనూరు సోదరులు శ్రీనివాసులు, నారాయణస్వామి ఆధ్వర్యంలోఘనంగానిర్వహించారు.ముందుగా గ్రామంలో వారికి వైసీపీ నాయకులు ఎల్.కె శ్రీనివాసులు,వీరేశ్ నేతృత్వంలో బాన సంచా,పూల వర్షంతో గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించి ఒక చిన్నారికి గోరుముద్దలు తినిపించారు. మనబడి నాడు - నేడు పనులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిన్నారులతో కాసేపు ముచ్చటించి మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. గుడ్డు, చిక్కిడిమెనూ ప్రకారం అందుతున్నాయా లేదా అని చిన్నారులనుఅడిగితెలుసుకున్నారు. సర్పంచ్ రంగమ్మ,మండల జడ్పీటీసీ కిట్టు(రామకృష్ణ),ఎంపీపీ భర్త లుముంబా,డి.ఎస్.పి శ్రీనివాసులు,సీఐ రామకృష్ణా రెడ్డి,ఎంపీడీవో ఇద్రుష్ బాషా,తహసీల్దార్ సుదర్శన్,ఎస్.ఐ భూపాలుడు, ఏవో సురేష్ బాబు,విద్యుత్ఏ.ఈ ఖాజావాలి, ఏ.పి.ఎం రమేష్ ,ఏ.పి.ఓ కృష్ణమూర్తి,కన్వీనర్ మల్లికార్జున,వైసీపీ నాయకులు ప్రేమనాథ్ రెడ్డి,మదన్ మోహన్ రెడ్డి,నారాయణ రెడ్డి,కప్పట్రాళ్ల దివాకర్ నాయుడు,రాష్ట్ర డైరెక్టర్ నీర్జల్ రెడ్డి,హనుమంత రెడ్డి,చంద్ర, యూసుఫ్,గపూర్, కో కన్వీనర్ కబీర్,రాఘవేంద్ర,ఈరన్న, సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

వెల్దుర్తి రూరల్ : ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించడానికి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. మండల పరిధిలోని రామళ్లకోట గ్రామంలో నాలుగవ రోజు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మున్నయ్య, మాధవస్వామి, పుల్లగుమ్మి నాగార్జున రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, కృష్ణారెడ్డి, రామస్వామి,కో ఆప్షన్ నెంబర్ మాలిక్ భాష, రామయ్య, పాల్గొన్నారు.

కౌతాళం రూరల్ : అర్హులైన ప్రతి లబ్ధిదారుని గడపకు సంక్షేమ ఫలాలు చేరుతున్నాయని మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి అన్నారు. శనివారం ఉదయం మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో"గడప గడపకు వైయస్సార్ ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. జడ్పిటిసి రాధా ప్రియదర్శిని, కో ఆప్షన్ నెంబర్ మహబూబ్ సాబ్, మండల ఉపాధ్యక్షులు బుజ్జి స్వామి, వైఎస్ఆర్సిపి మండల నాయకులు ఆత్రి గౌడ్, నాగరాజు గౌడ్, ఏకాంబరెడ్డి, మరి గౌడ్, కౌతాళం సర్పంచ్ పాల్ దినాకర్, నాగభూషణం గౌడ్, క్యాంప్ అనిల్ కుమార్, అవతారం,సమద్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీకి చరిష్మా ఎంపిక

విశాలాంధ్ర-హొళగుంద : ఆలూరు నియోజకవర్గం లో జరిగిన నియోజకవర్గస్థాయి క్రీడా పోటీల్లో గజ్జహళ్లి పాఠశాలలో పదవ తరగతి చదివేవిద్యార్థిని చరిష్మా జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైందని ఇన్చార్జ్ హెడ్మాస్టర్ సౌమిద శనివారం తెలిపారు. అండర్ 17 క్రీడా పోటీల్లో పాల్గొన్న చరిష్మా జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైందని పిటి రజిని కృషి వల్ల విద్యార్థిని చరిష్మా జిల్లాస్థాయి పోటీకి ఎదిగిందని అన్నారు. జిల్లా స్థాయి నుండి కాక రాష్ట్ర స్థాయికి విద్యార్థిని ఎదగాలని హెడ్మాస్టర్ పేర్కొన్నారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థిని చరిష్మాను హెడ్మాస్టర్ సౌ మీద పాఠశాల కమిటీ చైర్మన్ సభ్యులు గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందన తెలిపారు.